...త్రమే ఉంటుంది. దాని ...లకు నాలుగు రశీదులు ...దుపై రూ.ఎనిమిది వేలకు

అధికారులు తెలిపారు. గదులు రిజర్వ్ చేసుకునే వారు నేరుగా సీఆర్వో కార్యాలయానికి వెళ్లి రిజర్వ్ చేసుకుని రశీదు పొందాలని కోరారు.

# రాష్ట్ర స్థాయి చెస్ పోటీల్లో ప్రథమం

**కాకినాడ రూరల్:** స్థానిక కేంద్రీయ విద్యాలయంలో పదో తరగతి చదువుతున్న సురాడ యశస్వి సత్య గంగాధర్ రాష్ట్ర స్థాయి చెస్ టోర్నమెంట్లో ప్రథమ స్థానం సాధించాడు. గుంటూరులో ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకూ నిర్వహించిన అండర్–15 చెస్ ఓపెన్ టోర్నమెంట్‌లో మొదటి స్థానం పొంది, తమిళనాడు రాష్ట్రంలో జరిగే నేషనల్ అండర్–15 చెస్ ఓపెన్ టోర్నమెంట్‌కు ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపికయ్యాడు. ఇటీవల 53వ జాతీయస్థాయి చెస్ స్పోర్ట్స్ మీట్‌లో యశస్వి సత్య గంగాధర్ విజేతగా నిలిచి బంగారు పతకం సాధించాడు. కేవీ స్కూల్ తరఫున నేషనల్‌లో వరుసగా మూడు గోల్డ్ మెడల్స్ సాధించాడు. మూడుసార్లు స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకి సెలెక్ట్ అయ్యి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో జరిగే అనేక చెస్ టోర్నమెంట్‌లలో బహుమతులు సాధించాడు. 2018 నుంచి 2024 వరకూ జరిగిన చెస్ పోటీల్లో సుమారు 50 మెడల్స్ పొందాడు. తన కుమారుడు గంగాధర్ గ్రాండ్ మాస్టర్ కావాలని చెస్ సాధన చేస్తున్నట్లు తల్లిదండ్రులు మహాలక్ష్మి, శ్రీనివాసరావు తెలిపారు. తండ్రి శ్రీనివాసరావు ఇంటెలిజెన్స్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నారు.




**సాధించిన మెడల్స్, బహుమతులు, సర్టిఫికెట్లతో సురాడ యశస్వి సత్యగంగాధర్ (కుడివైపు)**

లోవరాజుతో... చేతిలో ఉన్న... అతన్ని చికిత్స... త్రికి తరలించ... పత్రికి తీసుకె... నమోదు చేసి...

## గంజా...

## ఇద్ద...



**నిందితులను...**
**ఎస్సై నాగబా...**

**గండేపల్లి:** గం... నట్లు గండేప... తెలిపారు. ఆ...

# చదరంగంలో జాతీయస్థాయికి ఎంపిక



యశస్వి సత్యగంగాధర్

మసీదు సెంటర్, న్యూస్‌టుడే: ఈనెల 15 నుంచి 17 వరకు గుంటూరులో జరిగిన అండర్-15 చెస్ ఓపెన్ టోర్నమెంట్‌లో కాకినాడకు చెందిన క్రీడాకారుడు యశస్వి సత్యగంగాధర్ మొదటి స్థానంలో నిలిచాడు. నవంబరులో తమిళనాడులో జరిగే జాతీయస్థాయికి ఎంపికయ్యాడు. కేంద్రీయ విద్యాలయంలో 10వ తరగతి చదువుతున్న యశస్వి ఇటీవల జరిగిన 53వ జాతీయస్థాయి స్పోర్ట్స్ మీట్‌లో విజేతగా నిలిచి బంగారు పతకం సాధించాడు. తండ్రి గంగాధర్ కాకినాడ ఇంటెలిజెన్స్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. తల్లి మహాలక్ష్మి గృహిణి. ఈ సందర్భంగా విద్యార్థిని పలువురు అభినందించారు.

# చెస్ పోటీల్లో బంగారు పతకం



మసీదు సెంటర్: గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో జరిగిన కేంద్రీయ విద్యాలయాల 53వ జాతీయస్థాయి చెస్ పోటీల్లో కాకినాడ జిల్లాకు చెందిన యశస్వి గంగాధర్ బంగారు పతకం సాధించాడు. ఇటీవల అయిదు రోజుల పాటు జరిగిన ఈ టోర్నమెంట్‌లో ఏపీ తెలంగాణ రీజన్‌కు చెందిన గంగాధర్ 9 రౌండ్లలో 7.5 పాయింట్లు సాధించి మొదటి స్థానంలో నిలిచాడు. గంగాధర్ కాకినాడ కేంద్రీయ విద్యాలయంలో పదో తరగతి చదువుతున్నాడు. బంగారు పతకం సాధించిన గంగాధర్‌ను పాఠశాల ప్రిన్సిపల్ బి.

సాక్షి

క్లుప్తంగా

# జాతీయ చెస్ పోటీల్లో బంగారు పతకం

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో జరిగిన కేంద్రీయ విద్యాలయాల 53వ జాతీయ స్థాయి చెస్ పోటీల్లో కాకినాడ జిల్లా పి.వెంకటాపురం కేంద్రీయ విద్యాలయం పదో తరగతి విద్యార్థి సూరాడ యశస్వి సత్యగంగాధర్ బంగారు పతకం సాధించాడు. ఈ పోటీలకు 25 రీజియన్ల నుంచి 120 క్రీడాకారులు హాజరయ్యారు. ఏపీ, తెలంగాణ రీజియన్‌కు చెందిన గంగాధర్ 9 రౌండ్లలో 7.5 పాయింట్లతో మొదటి స్థానంలో నిలిచాడు. అతన్ని పాఠశాల ప్రిన్సిపాల్ బి.శేఖర్, ఉపాధ్యాయులు అభినందించారు.



# చెస్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన గంగాధర్

సర్పవరంజంక్షన్, సెప్టెంబరు 29: జాతీయస్థాయి చెస్ పోటీల్లో కాకినాడరూరల్ పి.వెంకటాపురం కేంద్రీయ విద్యాలయ పదో తరగతి విద్యార్థి సూరాడ యశస్వి సత్యగంగాధర్ గోల్డ్‌మెడల్ సాధించాడు. ఇటీవల గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో జరిగిన 53వ కేంద్రీయ విద్యాలయాల 2024-25 జాతీయస్థాయి చెస్ స్పోర్ట్స్‌మీట్‌లో యశస్వి సత్య గంగాధర్ పాల్గొన్నాడు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో 25 రీజియన్స్ నుంచి సుమారు 120మంది విద్యార్థులు చెస్ పోటీల్లో పాల్గొన్నారు. ఇందులో తెలంగాణా, ఏపీ రీజన్‌కు చెందిన యశస్వి సత్య గంగాధర్ 5 రోజుల పాటు జరిగిన టోర్నీలో 9 రౌండ్లలలో 7.5 పాయింట్లు సాధించి మొదటిస్థానంతో జాతీయ స్థాయిలో గోల్డ్‌మెడల్ సాధించాడు. ఇతను గతంలో రెండుసార్లు ఈ జాతీయ టోర్నీలో పాల్గొనగా మొదటిసారి 4వ స్థానం సాధించి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్ఐ)కి ఎంపికయ్యాడు. రెండోసారి 5వ స్థానంలో నిలిచాడు. ఈసారి 2024-25 స్పోర్ట్ మీట్‌లో పాల్గొని తన మెదడుకి మరింత పదును పెట్టి, చెస్‌లో ఎదుటివారి ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ చెక్ పెట్టడంతో జాతీయ స్థాయి చెస్ చాంపియన్‌గా యశస్వి సత్య గంగాధర్ నిలిచి గోల్డ్‌మెడల్ సొంతం చేసుకున్నాడు. గోల్డ్‌మెడల్ సాధించి కాకినాడ కేంద్రీయ విద్యాలయ పేరు ప్రతిష్టలను జాతీయస్థాయిలో ఇనుమడింపచేసిన గంగాధర్‌ని ప్రిన్సిపాల్ బి. శేఖర్, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.



గోల్డ్‌మెడల్‌తో సూరాడ యశస్వి సత్య గంగాధర్